# మురిపెమంత ముద్దు

ముచ్చర్ల రజనీశకుంతల

'ఈ వేళ ఏకాంత ప్రశాంత ఏకాంత పీఠంలో దురించు జహాపనా' అని కోయిల కంఠాన్ని అరువడిగి పాడాలని వుంది. నా మురిపాలను విరిమాలగా చేసి నీ మెడను అలంకరించాలని వుంది, నువ్వు నా హృదయాభినేత్రివి... నిజం... నిద్రలో పక్కకు ఒత్తిగిల్లినప్పుడు తటిల్లతలా మెరిసిన నీ మేని సోయగమ్మి దొట్టు''

★ ★ ★



''హేయ్ మొద్దూ... ఏం చేస్తున్నావు? నిద్రపోతున్నావా? ఊహూ నాకు తెలుసు. నువ్వు నిద్రపోవు. వెల్లికిలా పడుకొని నీ గుండెల మీద నే వ్రాసిన ఈ ఉత్తరం చదువుతు 'ఈ వేళలో నీవు ఏం చేస్తుంటావో' అని పాడుకుంటూ వుంటావు. అవునా?''

ధాత్రిని రాత్రి కమ్ముకున్న వేళ చల్లగాలి అతి చనువుతో నిన్ను చుట్టుముట్టి చలితో ఉక్కిరి బిక్కిరి చేసి వణికిస్తోన్న క్షణాన, నువ్వేం ఆలోచిస్తుంటావ్ నాగురించి తప్ప. ఇప్పుడు నా భాస్వంత్ వుంటే, రెచ్చిపోతోన్న ఈ చలికి బుద్ధి చెప్పేదాన్ని. మనసైనవాడి కౌగిలి కన్నా వెచ్చదనాన్ని ఇచ్చేదేముంటుంది ఈ ప్రపంచంలో.

హేయ్ హనీ...

నేనిక్కడ ఫైర్‌ప్లేస్ ముందు కూర్చొని, రెండు చేతులను ఫైర్ ప్లేస్ ముందు ఉంచి.. తిరిగి చెంపలకు అన్చుకుంటున్నాను. చిత్రమేమిటంటే ఫైర్‌ప్లేస్ మంట నా చెంపలకు వెచ్చదనాన్ని ఇవ్వడం లేదు.

అయినా మనసైన అమ్మాయి కన్నా, మగాడికి అందులోనూ ఈ మగాడికి గొప్ప ఫైర్‌ప్లేస్ ఏముంటుంది. వళ్ళంతా వేడెక్కించే ఫైర్‌ప్లేస్ నువ్వు.

మైడియర్ ప్రెట్టీగాళ్...

వచ్చేస్తున్నాను నీకోసం, నీ తలపుల రెక్కలతో ఎగిరి వచ్చేస్తున్నాను. ఎక్కడ అమెరికా, ఎక్కడ ఇండియా. అయినాసరే నీకోసం వచ్చేస్తున్నాను. ఈ డాలర్లు, ఈ కెరీర్, ఈ స్టేటస్ అన్నీ వదులుకొని నీకోసం వచ్చేస్తున్నాను. నేను వచ్చేసరికి నువ్వేం చేస్తూ వుంటావు. బహుశా నాకోసం విరహోత్కంఠితవే అవుతావేమో...

నా మనసు తలుపులు తెరిచి నిన్ను ఆహ్వానించి, మరి నువ్వు వెళ్ళకుండా తలుపులు మూసేసా. నీ తలపులే నా తలపుల్లో మురిసి మెరిసిపోతున్నాయి. నీకోసం ఏం తేను. నీ యిష్టం.. వచ్చేక నువ్వేది అడిగినా ఇవ్వడానికి రెడీ! వుండనా మరి.

నీ

భాస్వంత్.

★ ★ ★

బయట వెన్నెల

**A**

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

ఫహరా.. లోపల వలి ఆజ ాయిషీ.. మంచానికి అడ్డంగా వెల్లకిలా పడుకొని, ఆ మూడ్రోజుల్లో ఆ ఉత్తరాన్నే ఎన్నో పదులసార్లు చ వుకుందో.

ఆ అక్షరాలు మాటలై, పాటలైనట్టు... తన గుండె సవ్వడి ఆ పాటలకు వాద్య సంగీతమైనట్లు అనిపిస్తోంది.

భాస్వంత్ ఆలోచనలు యంవద చెక్కిళ్ళను రుధిర వర్ణంలోకి మార్చేసా యి. ఈ క్షణం తన భాస్వంత్ ఇక్కడ వుండి వు టే... హమ్మో ఎంత అల్లరి.

ప్రియంవదకు మొదటిరా త్రి గుర్తొచ్చింది.

మొగుడి అల్లరీ గుర్తొచ్చిం

★ ★ ★

ప్రియంవద తలొంచుకుని వుంది.

భాస్వంత్ అలానే ఆమెను చూస్తోండిపోయేడు.

బ్రహ్మదేవుడు చాలా స్వా పరుడు. ఈ సృష్టిలో ప్రకృతిని, ఆడవాళ్ళను అత్య ంత అందంగా సృష్టించాడు. బహుశా క్షీరసాగర మథనంలో సురులకు-అసురులకూ తెలియకు ండా తన కోసమే బయటకు వచ్చి, యుగాలు నిరీ క్షించి, ఇప్పుడిలా తన చెంతకు వచ్చిందా?

పాల మీగడతో స్నానించి ందా? గులాబీ రేకులతో పెదవులద్దుకుందా? తామర కులతో అరచేతులకు గోరింట పండించిందా!

భాస్వంత్ లేచాడు. ప్రియం వద దగ్గరకి నడిచాడు. కిటికీలోనుంచి వెన్నెల కిరణం ఒకటి ఆమె నడుం ఒంపుని తాకి రిఫ్లెక్ట్ అయింది. వెన్నెల కిరణం తాకిన చోట ముత్యమంత ముద్దును ముద్రించాలన్న కోరికకు. క్షణాల్లో రెక్క లొచ్చాయి.

మోకాళ్ళమీద కూర్చొని ఆ మె నడుం ఒంపు మీద తన పెద వులు ఆన్చాడు.

కల్పితమో.. అసంకల్పి తమో.. ఆది కంపనమో.. ప్రకంపనమో.. ప్రియంవద చేయి అతని జుట్టులోకి వె ంది. అతన లాగే లేచి ప్రియంవద భుజం మీద చేయివేసి మంచం దగ్గరకి నడిపించాడు.

★ ★ ★

ఆమె కనురెప్పలు సిగ్గుతో బరువెక్కాయి. ఆమె బుగ్గలు బిడి యంతో ఎరుపెక్కాయి. ఆమె పెదవు లు తపనతో గులాబీ రెక్కలయ్యాయి. ఆమె గుండెలు లయబద్ధంగా, స్వ రబద్ధంగా ఆరోహణ, అవరోహణలవుతు న్నాయి.

భాస్వంత్ ఆమె పాదాల ద గ్గర కూర్చున్నాడు. పారాణి రాసిన ఆమె తె ల్లటి పాదాలు ముద్దొస్తున్నాయి. వెండి మెట్టె లు ఆమె పాదాలకు కొత్త అందాన్నిస్తే, పట్టీ లు ఆ అందానికి ఆ మెరుగులు దిద్దినట్టున్నాయి.

★ ★ ★

ప్రియా...

''హు..''

''ప్రియా అని పిలిస్తే తెలుగు సినిమాల్లో పిలిచినట్టుంది కదూ. ప్రియా... అని హీరో, ప్రియతమా అని హీరోయిన్ పిలుచుకుంటున్నట్టు వుంటుంది కదూ'' ఆమె చుబుకాన్ని పైకెత్తి అన్నాడు.

ఆమెకు నవ్వొచ్చింది. ఆ నవ్వును పెదవుల చాటున బంధించాలని విశ్వప్రయత్నం చేసింది.

''మళ్ళీ ఓ ముద్దు పెట్టుకోనా?'' అడిగాడు ఇందాకటి నడుం మడత ముద్దు గుర్తొచ్చి భాస్వంత్.

''హమ్మో.. వద్దు... నాకు సిగ్గు'' అంది రెండు చేతులతో మొహాన్ని దాచుకుంటూ.

''పోనీ నువ్వు కళ్ళు మూసుకో. అఫ్‌కోర్స్ నేను కూడా కళ్ళు మూసుకునే ముద్దు పెట్టుకుంటాను''

''ముద్దొద్దు'' అంది సిగ్గు సిగ్గుగా.

''పోనీ మురిపెం...'' అతను వెంటనే రిటార్టిస్తూ అడిగాడు.

''అదేమిటి?'' అడిగింది అర్థంగాక!

''ముద్దు తర్వాత స్టెప్పు. పోనీ ఓ పజ్లేయనా? నేనో జోక్ వేస్తాను. నువ్వు నవ్వకుండా వుంటే నేను బుద్ధిగా ముద్దుపెట్టుకోకుండా వుంటాను. నువ్వు నవ్వితే ఓ ముద్దు. నవ్వకపోతే ఆ ముద్దు వద్దు''

ఆ పందెం ఆమెకు గమ్మత్తుగా అనిపించి అతని మాటలతో, సాన్నిహిత్యపు సంస్కారపు లతో ఆమె బిడియం కొద్ది కొద్దిగా సడలిపోతోంది

''ఓ అమాయక శాస్త్రి ఇంటర్వ్యూ కోసం అప్లికేషన్ ఫామ్ నింపుతూంటే ఓ కాలమ్ దగ్గర 'సెక్స్' కనిపించింది. వెంటనే ఆ అమాయకపు శాస్త్రి 'రెం

## లక్కీ రక్షిత

**'ఇడియట్' సినిమాతో తెలుగు చిత్రసీమలో తళుక్కున మెరిసిన గ్లామర్ స్టార్ రక్షితకి మరో బంపర్ చాన్స్ వచ్చిందని తెలుస్తోంది. నువ్వు-నేను, జయం చిత్రాల తర్వాత తేజ దర్శకత్వం వహిస్తూ నిర్మించబోయే 'నిజం' సినిమాలో మహేష్‌బాబు సరసన ఓ నాయికగా నటించే చాన్స్ వచ్చిందని టాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. రక్షితతోపాటు రాశి మరో నాయికగా కాగా ఇంకో హీరోయిన్ కూడా ఈ సినిమాలో నటిస్తుందని వార్తలు వస్తున్నాయి.**



రోజులకోసారి' అని బుద్ధిగా రాసాడు''

ఒక్క క్షణం ఆమెకు అర్థం అవలేదు. అర్థమైన మరుక్షణం కెంజాయ వర్ణం ఆమె బుగ్గల్ని ఆక్రమించుకుంది. అసంకల్పితంగా నవ్వింది.

''ఓడిపోయావ్.. ఓడిపోయావ్.. నువ్వు నవ్వావ్. గివ్ మీ మై ముద్దు'' అంటూ తెలుగు ఇంగ్లీష్ మిక్స్‌చేసి ఆమెను దగ్గరకు లాక్కున్నాడు.

కొద్దిక్షణాలు నిశ్శబ్దం. ఆమె కళ్ళు గట్టిగా మూసుకుంది. అతను అలానే వుండిపోయాడు. ఆమె ఆశ్చర్యంగా కళ్ళు తెరిచింది. తననలాగే చూస్తుండిపోవడంతో సిగ్గుపడింది.

''నువ్వు సిగ్గుపడితే ముద్దొద్దు. కొన్నిచోట్ల సిగ్గుపడితే అందం, కొన్ని సమయాల్లో సిం

కుండా ఫ్రెండ్లీ మనలేంత అందం'' అతను నర్మగర్భంగా చెప్పాడు. ఆమెకు ఆ మై మరోసారి నవ్వింది.

అతడి తలను తన గు ండెల మీదికి లాక్కుంది. కోడి కూసే వేళ అతనామె నుండి విడివడ్డాడు. ఆ రాత్రంతా వాళ్ళ మధ్య అ ద్భుతమైన శృంగారయుద్ధం కొనసాగింది.

అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం వచ్చింది. డాలర్లమీద మో అతడ్ని అమెరికా వెళ్ళని చ్చింది. పెళ్ళయ్యాక ( యంవదతో గడిపింది కొన్నాళ్ళే. ప్రియంవదను అ మెరికా తీసుకువెళ్దామనే అనుకున్నాడు. వరల్డ్‌ట్రేడ్ సెంటర్‌పై దాడి, ఐ.టి.కి అమెరికాలో డిమాండ్ త గ్గడం ఒక కారణం కాగా, ప్రియంవద జ్ఞాపకాలు.. ఇం డియా.. తన ఇల్లు.. తన వాళ్ళూ.. అన్న ఫీలింగ్ భా స్వంత్‌ని నిలబడనీయ లేదు. ఇండియా వచ్చి ఇక్క డే సెటిలవ్వాలని డిసైడ య్యాడు. బ్యాక్ టు ఇం డియా.. మేరా భారత్ మహాన్.

★ ★

డోర్ బెల్ మోగడంతో ఉలిక్కిపడింది ప్రియం వద. మిడ్‌నైట్ ఎట్ ట్వెల్వ్. ఈ వేళప్పుడు ఎవరు.. తన భాస్వంత్ కాదు కదా అంతే పరుగున వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా న భాస్వంతుడే!

ఎన్ని నెలలు విరహం... ఎన్నిరోజుల నిరీక్షణ.. ఎన్నివందల గంటల దూరం.. ఒక్క క్షణం ఉక్కిరి బిక్కిరి చేసింది ఆమె మనసును. ఉద్వేగం పట్టి కుదిపింది. అతని గుండెల మీద వాలిపోయింది.

★ ★ ★

''ప్రియంవదా.. మై స్వీట్ హనీ, మైడియర్ ప్రెట్టీ గాళ్.. హేయ్ ముద్దూ.. నీకెన్ని పేర్లని... అమెరికాలో రోజుకో పేరుతో నిన్ను పిలుచుకునేవాడిని. నా బెడ్రూంలో నీ ఫొటోతో ఎన్ని నిద్రలేని రాత్రుళ్లు కబుర్లు చెప్పుకున్నానో. నిజం చెప్పాలంటే ఎవరికెవరమో తెలియని మొదటి రాత్రి బిడియపు కలయిక కన్నా, ఒకరికొకరు తెలిసి, విరహంతో దూరమై, తిరిగి దగ్గరైన ఈ క్షణం నా దృష్టిలో ముచ్చటైంది, ముద్దయింది'' భాస్వంత్ చెప్పుకుపోతున్నాడు ఆమె గుండెలమీద తలపెట్టి, ఆమె మంగళసూత్రాలతో ఆడుకుంటూ.

ఆ రాత్రంతా వాళ్ళిద్దరి కంటికి కునుకు లేదు. మనసుకు విసుగు లేదు. తనువులకు విరామమూ లేదు. ఆ రాత్రంతా ఆమె అతని ముద్దుల బాకీ తీరుస్తూనే వుంది. తొలిరేయి నాటి బాకీ అది. ఇప్పుడు అతని బదులు ఆమె జోకులు చెబుతోంది. అతను నవ్వాపుకోలేక నవ్వి ఓడిపోతూ, ఆమెను గెలిపించి, ఆమెనుంచి ముద్దులన్నీ రాబట్టుకొని, ఓడిగెలుస్తూనే వున్నాడు.

★ ★ ★

తెల్లవారుఝామున అతను బద్దకంగా యాడు. ఆమె రెండు చేతులూ తన వీపును విషయం గ్రహించాడు.

''అమెరికా నుంచి నాకేం తెచ్చారు?'' అతని నుదురు మీద ముద్దుపెడుతూ.

అతను నవ్వాడు. వెన్నెలంత స్వచ్ఛంగా ప్రేమంత సహజంగా!

''ఏం తెచ్చానని అనుకుంటున్నావు?'' తను.

''మీరేం తెచ్చారో చెప్పండి'' అడిగింది ప్రియంవద.

''ముద్దు... మురిపెమంత ముద్దు'' తను.

''మురిపెమంత ముద్దా?''

''అవును. నీమీద మురిపాలు నా గుండె నిండివున్నాయి. నేనంటే నీకెంత మురిపెమో వీపును చుట్టిన నీ రెండు చేతులే చెబుతున్నాయి. మురిపాల ముద్దు... మన మురిపెమంత ముద్దు నీకోసమే'' అంటూ ఆమె నుదురుమీద ముద్దుపెట్టుకున్నాడు. అది ముత్యమంత కాదు, మురిపెమంత ముద్దు.


# కేశవర్ధిని...
## పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం



పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె
అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన
శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.
కొద్ది చుక్కల కేశవర్ధిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో
కలిపి శిరోజాలకి రోజూ రెండు సార్లు బాగా రాస్తే అవి
ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా నిగనిగ
లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.
ఈ రోజే కేశవర్ధిని కొనండి.
ఆరు నెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




కేశవర్ధిని
తలనూనె
కేశవర్ధిని ప్రొడక్ట్స్, చెన్నై-600 087